కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- ప్రభుత్వం నిరుద్యోగ భృతి అమలు చేయాలి
- రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు గుణపాఠం చెప్పాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఖలీల్‌వాడిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఒకవైపు నిరుద్యోగులు ఏళ్లతరబడి కోచింగ్ సెంటర్లకే పరిమితమవుతుంటే మరోవైపు ప్రభుత్వం రిటైర్మెంట్ కాలపరిమితి పెంచుతూ ఉద్యోగులపై భారం పెంచుతోందని ఆరోపించారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగుల పక్షాన 317 జీవోకు వ్యతిరేకంగా బీజేపీ ఉద్యమిస్తే అరెస్టులు, లాఠీఛార్జీలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, నిరుద్యోగులకు రూ. నాలుగు వేల నిరుద్యోగ భృతి పథకం అమలు చేశాకే పట్టభద్రులను ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చీకటి పాలనకు బుద్ధి చెప్పాలంటే మేధావులందరూ ఏకమై ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యకు మొదటి ప్రాధాన్యతగా ఓట్లు వేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి భోజాగౌడ్, కోశాధికారి ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలుగు భాషను మరువొద్దు


కథాకార్డులతో డాక్టర్ కాసర్ల, ఉపాధ్యాయులు

మోపాల్: విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నా.. తెలుగు భాషను మరువొద్దని, తెలుగులో ఉండే మాధుర్యాన్ని అందుకోవాలని సిర్పూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సిర్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. మాతృభాషలో ఆలోచించే వ్యక్తి తన అభిప్రాయాలను స్పష్టంగా, సూటిగా, సమర్థవంతంగా వ్యక్తం చేస్తాడని అన్నారు. బాధను, దుఃఖాన్ని, ఆనందాన్ని చక్కగా చెప్పాలంటే మాతృభాష అవసరమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు మాట్లాడుతూ.. తెలుగు భాష అంటే కేవలం క్రియలతో అంతమయ్యే భాష మాత్రమే కాదని, సామెతలు, పొడుపు కథలు, నుడికారాలు, పలుకుబడులు, జాతీయాలు వీటన్నింటిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ మాట్లాడే భాష తెలుగు అని అన్నారు. అనంతరం వంద కథాకార్డులను డాక్టర్ కాసర్ల తన సొంత ఖర్చులతో తయారు చేయించి సిర్పూర్ పాఠశాల గ్రంథాలయానికి బహుమతిగా అందించారు. విద్యార్థులకు జాతీయాలు, పొడుపు కథలు, సామెతలు, తెలుగు పద్యాలు, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, అక్బర్ భాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కమ్యూనిస్టులపై కేసీఆర్ వ్యాఖ్యలు అభ్యంతరకరం


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నిజామాబాద్‌సిటీ: కమ్యూనిస్టులు పాలకులకు తొత్తులుగా మారారని మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని సీపీఎం నేతలు మండిపడ్డారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లాడుతూ.. కమ్యూనిస్టులు ఎప్పుడూ ప్రజలతోనే ఉంటారని, ఏ రాజకీయ పార్టీకి తొత్తులుగా ఉండరని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై ఒక్క మాట మాట్లాడని కేసీఆర్ ఎవరికి తొత్తో ప్రజలు గమనించారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టుల సహకారంతోనే గెలిచామని చెప్పుకున్న కేసీఆర్ ఇప్పుడు విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు పెద్ది వెంకట్ రాములు, జె శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యశోదలో అరుదైన శస్త్రచికిత్స


మాట్లాడుతున్న వైద్యుడు కిరణ్

నిజామాబాద్‌నాగారం: అసాధారణమైన ట్యూమర్‌తో బాధపడుతున్న రోగికి నగరంలోని యశోద ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసినట్లు న్యూరో సర్జన్ కేఎస్ కిరణ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిచ్‌పల్లికి చెందిన ఫర్జానా బేగం అనే మహిళ తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ చికిత్స కోసం ఆస్పత్రిలోని వైద్యులను సంప్రదించిందని అన్నారు. ఆమెకు పలుమార్లు తిమ్మిర్లు రావడం, చూపు మందగించడం, కిందపడిపోవడం జరిగిందన్నారు. ఆమెకు ఎంఆర్ఐ బ్రెయిన్ (ప్లెయిన్ అండ్ కాంట్రాస్ట్) చేయించి పెద్ద పిట్యూటరీ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ట్యూమర్‌లో ఉన్న గ్రోత్ హార్మోన్స్ సీక్రెషన్స్ వల్ల ఈ వ్యాధి వస్తుందని అన్నారు. నరానికి, నాడికి అంతు చిక్కక సంక్లిష్టంగా ఉన్న ఈ ట్యూమర్‌ను అరుదైన శస్త్ర చికిత్సతో తొలగించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాలు విడుదల

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాల సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి కళాశాలకు సంబంధించి డిసెంబర్, జనవరి 2025లో నిర్వహించిన బీఏ, బీకాం, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ ఒకటి, మూడో, ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఐదవ సెమిస్టర్‌లో 62.65శాతం, మూడో సెమిస్టర్‌లో 55.14శాతం, ఒకటో సెమిస్టర్‌లో 41.44శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


సమావేశంలో మాట్లాడుతున్న సాయన్న

నిజామాబాద్‌నాగారం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు, పాత పింఛన్ పునరుద్ధరణకు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గైని గంగాధర్, సింగడె పండు, జగన్మోహన్, లక్ష్మి యాదవ్, విద్యాసాగర్, కృష్ణ యాదవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టభద్రులు, నిరుద్యోగుల సమ్మేళనం

సుభాష్‌నగర్: నగరంలోని హోటల్ కపిలలో బీఎస్పీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పట్టభద్రులు, నిరుద్యోగుల సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు పీఆర్వో ప్రవీణ్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పట్టభద్రులు సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విరాళం అందజేత

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లో రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో పునఃనిర్మిస్తున్న కోనేరు నిర్మాణానికి పెర్కిట్‌కు చెందిన మునిపల్లి శివ రూ. 21,116 నగదును వీడీసీ ప్రతినిధులకు శుక్రవారం అందజేశారు. గ్రామస్తులు, నాయకులు ఉన్నారు.

బీజేపీ అభ్యర్థులదే విజయం


సిరికొండలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్

సిరికొండ: పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ పన్నా ప్రముఖ్‌ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడ చూసినా బీజేపీదే విజయమని అన్నారు. క్షేత్ర స్థాయిలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసేలా అవగాహన కల్పించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటున్న బీజేపీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాలన్నారు. జిల్లా నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, పద్మారెడ్డి, రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, లింబాద్రి, సతీశ్, గోవింద్, గంగారెడ్డి, సూరినీడ గోపి, కిరణ్, మారుతి, మహేందర్, సాయాగౌడ్, రాజేందర్, బూస రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..

సిరికొండ: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్‌కుమార్ కోరారు. ధర్పల్లి మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు జిగ్రి మహిపాల్‌యాదవ్, కర్క గంగారెడ్డి, గంగదాసు, మురళీగౌడ్ పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


కలిగోట్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

జక్రాన్‌పల్లి: వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్త విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కలిగోట్‌లో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రైతు సంక్షేమ శాఖ కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వరిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవ నియంత్రణ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి వెంకటరెడ్డి రైతులకు వ్యవసాయంలో లింగాకర్షక బుట్టల వినియోగం, విత్తన శుద్ధి వినియోగాలను వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో రైతుల పంటలను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏవో దేవిక, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ఉదయ్‌శంకర్, హొన్నప్పగౌడ్, ఏఈవో శివ, రైతులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలి

జిల్లా జడ్జి సునీత కుంచాల


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్జి సునీత కుంచాల

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నారు. నగరంలోని శ్రావ్య గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన రవి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవానికి జడ్జి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. నేటితరం యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని అలా కాకుండా చిన్ననాటి నుంచే విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన కల్పిస్తే వాటికి దూరంగా ఉంటారన్నారు. మత్తుపదార్థాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తప్రహల్లాద నాటిక, ఛత్రపతి శివాజీపై రూపొందించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఏసీపీ రాజవెంకట్‌రెడ్డి, రిటైర్డ్ సీఐ కిషన్, ప్రముఖ యోగా మాస్టర్ ప్రభాకర్, విద్యాసంస్థల చైర్మన్ మహేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ సరళామహేందర్ రెడ్డి, శ్యామ్, రేణుమహేందర్ పాల్గొన్నారు.


వివిధ వేషధారణలో విద్యార్థులు

పరీక్ష ప్యాడ్ల వితరణ

పెర్కిట్: ఆర్మూర్ మండలం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పట్టణానికి చెందిన పట్వారి తులసి కుమార్ శుక్రవారం పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్యామల బాయి, ఉపాధ్యాయులు నరహరి, శ్రీనివాస్, వేణుగోపాల్, ఆనంద్, మోహన్, రాగిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బోధన్‌లో ప్రత్యేక బలగాల కవాతు



బోధన్‌టౌన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని ప్రధాన వీధుల్లో కేంద్ర బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎస్టీ కళాశాల వసతి గృహంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఉపయోగించే ఆయుధాల వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ హకీంపేట్ డిప్యూటీ కమాండెంట్ వీరేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పట్టభద్రులు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కవాతులో సీఐ వెంకట నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు రోజుల పనిదినాలు కల్పించాలి


బ్యాంక్ ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నిజామాబాద్ రూరల్: బ్యాంక్ ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ సభ్యులు ఎంవీ రమేశ్ తెలిపారు. శుక్రవారం ధర్నా చౌక్ వద్ద ఉన్న బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. గ్రాట్యుటి రూ. 25లక్షలకు పెంచాలని, ఉద్యోగులపై దౌర్జన్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులపై విధిస్తున్న ఆదాయపు పన్ను సంబంధిత బ్యాంకు యాజమాన్యాలే భరించాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల నిర్వహించబోయే నిరవధిక సమ్మె ముందస్తు చర్యల్లో భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎ గురునాథ్, ఎస్ ప్రమోద్ కుమార్, టి శ్రీనివాస్, సుధాకర్, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ తారాబాయి

రుద్రూర్: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ తారాబాయి సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, జిల్లా బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఎంఈవో శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీదేవి, ఎస్ సాయిలు, పుష్ప పాల్గొన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కృష్ణదాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సేంద్రియ పంటల పరిశీలన


విద్యార్థులకు పంటలపై వివరిస్తున్న పాపారావు

ఎడపల్లి: బోధన్ మండల కేంద్రంలోని అమ్దాపూర్‌లో ఉన్న పీఎంశ్రీ(ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సేంద్రియ పంటలను శుక్రవారం పరిశీలించారు. గ్రీన్ స్కూల్ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా మండలంలోని జైతాపూర్ ఆదర్శ రైతు కరుటూరి పాపారావు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు పాపారావు ప్రకృతి వ్యవసాయం, సంప్రదాయపంటలతో ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటుందని చెప్పారు. నేల సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యకుమార్, టీచర్లు అరుణ, రామ్, పద్మ, సంధ్య, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలేయ స్క్రీనింగ్ టెస్ట్ శిబిరానికి విశేష స్పందన

బోధన్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాలేయ వ్యాధి సంబంధిత ఉచిత స్క్రీనింగ్ టెస్ట్ శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయురాలు గుర్రాల సరోజనమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మధుసూదన్, అద్దంకి ఉషాన్, ప్రకాశం, సాయిలు, సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,300	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,415		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	జాబిలమ్మ నీకు అంత కోపమా -11.00, 1.40, 7.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్-4.30, 10.20
స్క్రీన్-2	ఛావా(హిందీ)-11.00,1.40,4.40, 7.30, 10.20
స్క్రీన్-3	తండేల్(తెలుగు)-1.45, 4.40, 7.30 బాపు(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.15, 4.00, 7.10, 10.20 బాపు(తెలుగు)-1.25
స్క్రీన్-2	ఛావా(హిందీ)-10.00, 7.20, 10.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-1.20 జాబిలమ్మ నీకు అంత కోపమా -4.30
స్క్రీన్-3	జాబిలమ్మ నీకు అంత కోపమా-10.30 ఛావా(హిందీ)-1.20 తండేల్(తెలుగు)-4.40, 10.20 బాపు(తెలుగు)-7.45
స్క్రీన్-4	ది డెవిల్స్ చైర్(తెలుగు)-11.30 రామం రాఘవం(తెలుగు)-1.45 ఛావా(హిందీ)-4.20 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40 జాబిలమ్మ నీకు అంత కోపమా-10.40
లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-11.15, 6.15 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-2.15, 9.15
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

మాతృభాషతోనే మనుగడ


ఏర్గట్లలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మోర్తాడ్: మాతృభాషతోనే మనుగడ సాధ్యమని ఏర్గట్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కొమరగిరి కృష్ణచారి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ప్రముఖ కవి మహేశ్‌బాబు రచించిన తెలుగు వాణి శతకాన్ని నలుగురు విద్యార్థులు పద్యాధారణ చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, కవితల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.


పద్య పఠనం చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శతకధార పద్య పఠనం

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో శతక పద్య పఠనం నిర్వహించారు. విద్యార్థులు తెలుగువాణి శతకంలోని 108 నీతి పద్యాలను పాడారు. వీరిని ప్రముఖ కవి అశోక్ రాజు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


ముస్కు బొర్రన్న దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి మాజీ సర్పంచ్ ముస్కు చిన్న సాయారెడ్డి తండ్రి ముస్కు బొర్రన్న ఇటీవల మృతి చెందాడు. దీంతో శుక్రవారం మృతుడు బొర్రన్న దశదిన కర్మలో స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని బాధిత కుటుంబ సభ్యులైన ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న సాయారెడ్డిలను పరామర్శించారు. మృతుడు బొర్రన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు శేఖర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, చిన్నారెడ్డి, నర్సారెడ్డి, లింగం, తిరుపతిరెడ్డి, కిషన్‌నాయక్, జితేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899